మహిళలకు అండగా ఉంటా..

- వైద్యం, విద్యానికి తోడ్పాటు అందిస్తామని హామీ
- ఉప్పల్‌లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పొందిన లబ్ధిదారులతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జూలై 9: మహిళలకు అండగా ఉంటూ, తనవంతు తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ మండల పరిధిలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై చెక్కులను పంపిణీ చేశారు. మండల పరిధిలోని 141 చెక్కులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి కుటుంబపెద్దగా ముందుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రజలకు విద్య, వైద్యం అందించడానికి తనవంతు సహకారం అందిస్తామన్నారు. కాలనీ వాసుల అవసరాలు గుర్తించి, పనులు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం అందిస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూనే తులం బంగారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గీతాప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్లు శాంతిసాయిజెన్ శేఖర్, దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, రజితాపరమేశ్వర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సునీల్‌కుమార్, ఆర్ఐ సుధ, సిబ్బంది అనంతరాములు, నాగలక్ష్మి, అలివేలు, లక్ష్మి, వెంకన్న, విజయలక్ష్మి, బాలకృష్ణ, సత్యనారాయణ, సంజీవ, స్వామి, నేతలు మహేందర్, ముత్యంరెడ్డి, కొండల్‌రెడ్డి, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

చర్లపల్లి, జూలై 9: తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కృషి చేయాలని కోరుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం కమిటీ సూచన మేరకు నియోజకవర్గ అధ్యక్షుడు తాడూరి గగన్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి దామరపల్లి నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి కిరణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ప్రతినిధులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమానికి తన వంతు కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్లు శ్రీనివాస్, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ రామారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కార్యదర్శి కుమార్‌స్వామి, నాయకులు బేతాల బాల్‌రాజు, మణెమ్మ, యాకయ్య, కృష్ణ, లక్ష్మీనారాయణ, చారి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కల్పనకు కృషి

చర్లపల్లి, జూలై 9: నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ ప్రాథమిక పాఠశాలలో దేవిరాజు ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ప్లేట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు విద్యతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మహిపాల్‌రెడ్డి, కుమార్‌స్వామి, ఉపాధ్యాయులు సునీత, లక్ష్మిప్రసన్న, అనురాధ, నాయకులు లక్ష్మీనారాయణ, బాల్‌రాజు, రాజు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ఆకస్మిక తనిఖీలు

నేరేడ్‌మెట్, జూలై 9: మల్కాజిగిరి డీసీపీ పద్మజా రెడ్డి ఆదేశాలమేరకు కుషాయిగూడ ఏసీపీ మహేశ్, నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వినాయకనగర్‌లో అకస్మిక నిర్భంధ తనిఖీలు నిర్వహించారు. రాత్రి వేళ పోలీసులు 30మంది సిబ్బందితో ఆకస్మికంగా కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి ఇండ్లను, చుట్టు పక్క ప్రాంతాలను సోదా చేశారు. ఈ ఏసీపీ మహేశ్ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించామన్నారు. కాలనీల పరిధిలో పలు వాహన పత్రాలు తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశామన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు గాని, నేరస్తులు గానీ కాలనీ పరిధిలో షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయంపై పోలీసులు ఆరా తీశారు.



సైనిక్‌పురి పార్కులో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తదితరులు

ప్రకృతిని కాపాడే బాధ్యత అందరిది

కాప్రా: ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, ఇందుకోసం కాలనీల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. మంగళవారం కాప్రాడివిజన్ సైనిక్‌పురి పార్కులో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలోని 30 సర్కిళ్లలో 56 ప్రాంతాల్లో ఏడు వేల మొక్కలు నాటే కార్యక్రమం ప్రస్తుతం జరుగుతున్నదని అన్నారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ పి.ముకుందరెడ్డి, డివిజన్ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, హార్టికల్చర్ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మేడ్చల్ రూరల్, జూలై 9: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని గుండ్ల పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. వన మహోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలో మంగళవారం చైర్ పర్సన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ శ్రీహరి, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, పెంటయ్య, హేమంత్‌రెడ్డి, శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యుడు దేవేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

మేడ్చల్, జూలై 9: వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మర్రి దీపికానర్సింహారెడ్డి కమిషనర్ నాగిరెడ్డితో కలిసి 20వ వార్డులో మంగళవారం మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి, మెప్మా, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

పీర్జాదిగూడలోని సెట్విన్ సెంటర్‌లో మొక్క నాటుతున్న ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలి

పీర్జాదిగూడ, జూలై 9: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి పేర్కొన్నారు. వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ సెట్విన్ సెంటర్ ఆవరణలో వారు మేయర్ జక్క వెంకట్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు, రవీందర్, కార్పొరేటర్లు రమ్య సతీష్ గౌడ్, అనంతరెడ్డి, హరిశంకర్‌రెడ్డి. మంజుల రవీందర్,పోచయ్య, బచ్చరాజు పాల్గొన్నారు.

మీ సేవా కేంద్రాల్లో దోపిడీని అరికట్టండి

జవహర్‌నగర్, జులై 9: మీసేవా కేంద్రాల్లో దోపిడీని అరికట్టి ప్రజలకు న్యాయమైన సేవలు అందించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, ఎన్‌పీఆర్‌డీ సంఘాలు ఎమ్మార్వో సుచరితకు మంగళవారం ఎస్ఎఫ్ఐ, ఎన్‌పీఆర్‌డీ సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఎస్ఎల్ఎమ్ మీ సేవా కేంద్రానికి ఆధార్ కార్డు కావాలని వెళితే రూ.10వేలు కావాలని చెప్పడంతో కంగుతున్న సదరు వినియోగదారుడు అంత కట్టలేమని చెప్పాడు. 6700కు అయితే చేస్తామని చెప్పడంతో అప్పుచేసి డబ్బులు కట్టాడు. జవహర్‌నగర్‌లో అత్యధికంగా ప్రజలు కూలిపనికి వెళితే పొట్టగడుస్తదని, ఇలాంటి పేదలపై మీ సేవా కేంద్రం నిలువున దోపిడీ చేయడం దుర్మార్గమని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాథోడ్ సంతోష్ బాధితులకు అండగా నిలిచారు. కుల, ఆదాయం ధ్రువపత్రాల కోసం రూ. రూ.2వేల నుంచి రూ.10వేల వరకు వసూలు చేస్తున్న మీసేవలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నతాధికారులు మీ సేవా కేంద్రాలపై దృష్టి సారించి పేద ప్రజలకు మీసేవా ఛార్జీలకు లోబడి సేవలు అందేలా చూడాలని పేర్కొన్నారు. అవినీతి మీసేవా కేంద్రాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు.

ఆరు గ్యాంరెంటీల అమలులో ప్రభుత్వం విఫలం

కీసర, జూలై 9: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యాంరెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండల బీజేపీ నేతలు ఆరోపించారు. మంగళవారం ఉదయం తహసీల్దార్ కార్యాలయంలో మండల బీజేపీ కిసాన్‌మోర్చా అధ్యక్షులు అబ్రబోయిన నాగరాజు ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు రైతులకు రైతుబంధు, రుణమాఫీ అమలు చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వాలని, రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి ఫసల్‌బీమా యోజన పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధిచెప్పడం ఖాయమన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు కృష్ణయాదవ్, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ సుధాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రమేశ్‌రెడ్డి, మండల కార్యవర్గసభ్యులు శ్రీనివాసు, కృష్ణయాదవ్ భోగారం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌లో కొనసాగుతున్న సెలక్షన్స్

శామీర్‌పేట, జూలై 9 : తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాలకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ మంగళవారం కొనసాగించారు. 2024-25 విద్యా సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశాలకు జరుగుతున్న సెలక్షన్స్‌ను సాట్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రారెడ్డి, స్టేడియం అడ్మిని స్టేటర్ ఏఎన్‌కే గోకుల్, హన్మకొండ డీవైఎస్‌వో అశోక్ పరిశీలించారు. గ్రూప్-2 సెలక్షన్స్‌లో నిజామాబాద్, జగిత్యాల్, కరీంనగర్, రాజన్న సిరిసిల్లా, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల నుంచి విద్యార్థినీవిద్యార్థులకు ఎత్తు, బరువు, ఫ్లెక్సిబిలిటీ, ఫ్లెయింగ్ స్టార్ట్, 6*10 మీటర్లు రన్నింగ్, షటుల్ రన్, మెడిసిన్ బాల్ పుట్, స్టాండింగ్ బోర్డ్ జంప్, 800 మీటర్లు రన్నింగ్, మెడికల్ టెస్టులు నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వోలు వెంకటేశ్వర రావు, అశోక్, కోచ్‌లు, పీడీలు, పీఈటీలు, సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ డ్రైవర్స్‌కు అవగాహన

ఉప్పల్, జూలై 9 : విద్యార్థులను తీసుకువెళ్లే వ్యాన్ డ్రైవర్స్‌కు ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులను తీసుకువెళ్లేటప్పుడు వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉప్పల్‌లోని పలు పాఠశాలలకు వ్యాన్‌ల ద్వారా తీసుకువెళ్లే డ్రైవర్స్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు.

పాఠశాల సందర్శన

మేడ్చల్, జూలై 9 : మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను కమిషనర్ నాగిరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వినయశ్రీతో మాట్లాడి పాఠశాలల నెలకొన్న సమస్యల గురించి, అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రార్థన చేయ స్థలాన్ని మట్టితో ఫ్లోరింగ్ చేయించాలని కోరగా చేయిస్తామని హామీ ఇచ్చారు.

ఆశవర్కర్లకు కనీస వేతనాలు పెంచాలి

మల్కాజిగిరి, జూలై 9: ఆశవర్కర్లకు కనీస వేతం పెంచాలని జిల్లా ఆశవర్కర్ల అధ్యక్షురాలు హేమలత అన్నారు. మంగళవారం మల్కాజిగిరిలోని సీఐటీయూ కార్యాలయంలో ఆశవర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు హేమలత మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాన్ని రూ.26వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. మాతా,శిశు ఆరోగ్యంతో పాటు ప్రజల ఆరోగ్యం కోసం నిరంతం కృషి చేస్తున్నామన్నారు. వేతనాలు పెంచక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశవర్కర్ల ఇచ్చిన హామీలను అమలు పరచాలని అన్నారు. హామీలను అమలుపరచకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల కార్యదర్శి నర్సింగ రావు, స్వాతి, కవిత, రాజ్యలక్ష్మి, పుష్ప, సోని, శైలజ, మంగ, లలిత, భవాని, అర్చన, శిరీష, పద్మ, తులసి, సునీత పాల్గొన్నారు.

వనమహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

మేడ్చల్ కలెక్టరేట్, జులై 9: వనమహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌కుమార్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని తారక ఎన్‌క్లేవ్ పార్కులో చేపట్టిన పనులను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం వనమహోత్సవం ప్రారంభమౌతుందని, అందుకు పార్కులో మొక్కలు నాటడంతో పాటు వాకింగ్ ట్రాక్ తదితర పనులు చేపట్టినట్లు తెలిపారు. అధికారులు రాంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నాలా కన్వర్షన్‌ను రద్దు చేయాలి

మేడ్చల్, జూలై 9: అక్రమంగా జరిగిన నాలా కన్వర్షన్ రద్దు చేసి, గిరిజనుల రైతుల పేరిట పట్టా మార్పు చేయాలని గిరిజన పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు త్రివిక్రమ్ రాథోడ్ జిల్లా కలెక్టర్‌కు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. మేడ్చల్ మండలం రాజబొల్లారం 207 సర్వే నెంబర్‌లోని 18.05 ఎకరాల భూమి లంబాడి అమూర్యదని తెల్సినా స్వలాభం కోసం మేడ్చల్ తహసీల్దారు నాలా కన్వర్షన్ చేశారని ఆరోపించారు. కలెక్టర్ ఫిబ్రవరి 28, 2023 ఎండార్స్ చేసిన పత్రంలో అక్బర్జాపేట సర్వే నెంబరు 207 విలీనమైన 18 ఎకరాల ఐదు గుంటల భూమి అమూర్యాదని పేర్కొన్నారన్నారు. అయినా తహసీల్దారు ఆక్రమణదారులకు నాలా కన్వర్షన్ చేశారని తెలిపారు. సర్వే నెంబరు 207లో జరిగిన 14 ఎకరాల భూమిని సీజ్ చేసి, కన్వర్షన్ రద్దు చేయాలని, అదే సర్వే నెంబర్‌లోని నాలుగెకరాల భూమి అక్రమ పౌతిని నిలుపుదల చేయాలని, గిరిజను రైతుల పేరిట పట్టా మార్పు చేయాలని కోరారు

పోలీస్ సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోలీస్ సిబ్బంది బదిలీల్లో భాగంగా మేడ్చల్ పోలీస్‌స్టేషన్ నుంచి వివిధ పోలీస్‌స్టేషనల్‌కు బదిలీ అయిన ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను సీఐ సత్యనారాయణ మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు. పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. బదిలీ అయి వెళ్తున్న 18 మంది పోలీస్ సిబ్బంది ఉత్తమంగా సేవలందించారని తెలిపారు. వెళ్లిన ప్రతి చోటా ఇలాగే సేవలందించాలని కోరారు. **– మేడ్చల్, జూలై 9**

కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ కృషి

చర్లపల్లి, జూలై 9: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు సీఐటీయూ కృషి చేస్తుందని సీఐటీయూ జిల్లా నాయకుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని వీఈఎపీఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికురాలిని అక్రమంగా విధుల నుంచి తొలగించడంతో మేడ్చల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ప్రమోద్‌రెడ్డి సమక్షంలో కార్మికురాలికి రావాల్సిన గ్రాడ్యువిటీ, నలుబై ఐదు రోజుల ఈఎల్ డబ్బులు 1లక్షా 40వేల నష్టపరిహారాన్ని సీఐటీయూ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఉప్పల్, జూలై 9 : హబ్సిగూడ ఎన్‌జీఆర్ఐ సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏఈ ఎన్.రాంరెడ్డి తెలిపారు. ఈ ఫీడర్ పరిధిలోని హబ్సిగూడ ప్రధాన రహదారి, హబ్సిగూడ స్టీట్ నెం 3 నుంచి 7 వరకు, కాకతీయనగర్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఉప్పల్ పరిధిలో ..

విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉప్పల్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ ఏఈ నిఖిల్ తెలిపారు. స్టీట్ నెం 8 ఫీడర్ పరిధిలోని సర్వేకాలనీ, సర్వే ఆఫీస్, స్కైవాక్, జెన్‌ప్యాక్ట్ ఎదురుగా ఉన్న ప్రాంతాల్లో ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు విద్యుత్ ఉండదన్నారు. అదేవిధంగా హెచ్ఎండీఏ ఫీడర్ పరిధిలోని ఉప్పల్ భగాయత్ ఏరియా, కాలబైరవ టెంపుల్‌లేన్, టీఎన్ఆర్ లేన్, హెచ్ఎండీఏ లేఔట్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు.వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

కీసర, యాద్గార్‌పల్లి పరిధిలో..

కీసర, జూలై 9: కీసర విద్యుత్ సబ్‌స్టేషన్,యాద్గార్‌పల్లి సబ్‌స్టేషన్ తిమ్మాయిపల్లి 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ మురళీకృష్ణ తెలిపారు.

ఘట్‌కేసర్‌లో ..

ఘట్‌కేసర్,జూలై9: ఘట్‌కేసర్‌లో ఈనెల 10న విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ జి.సతీష్ కుమార్ తెలిపారు.ఉదయం 11 మధ్యాహ్నం 12:30 గంటల వరకు శివారెడ్డిగూడ ఫీడర్ పరిధిలోని మారుతీ నగర్,శివారెడ్డిగూడ,మైసమ్మగుట్ట,ఘనాపూర్, యాదాద్రి అపార్టుమెంట్,మండల కార్యాలయాలు, బండారి అపార్టుమెంట్ ప్రాంతాల్లో, పోచారం మున్సిపాలిటీ నారపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ బ్లాక్‌లు ఏ1నుంచి ఏ23,ఏ36, ఏ50, సి4 నుంచి, సి10,పల్లవి మాడల్ స్కూల్,డి1 ఫేస్ టు వరకు విద్యుత్ సరఫరా ఉండదని నారపల్లి ఏఈ ప్రదీప్ కుమార్ తెలిపారు.

చిలుకానగర్‌లో జడ్సీకి సమస్యల ఏకరువు

పురాతన బావిని పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్

ఉప్పల్, జూలై 9 : చిలుకానగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్ మంగళవారం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు కాలనీల్లో పర్యటించి, సమస్యలు తెలుసుకున్నారు. ఈ మేరకు కార్పొరేటర్ బన్నాల పలు అంశాలను, సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. పిస్తాహౌజ్ చౌరస్తాలో నిరుపయోగంగా ఉన్న పార్కు గోడను కుదించి, రోడ్డును విస్తరించాలని కోరారు. విసాసత్ ఎంక్లేవ్ కల్వర్టు పనులను సత్వరం ప్రారంభించేవిధంగా చూడాలన్నారు. చిలుకానగర్ బొడ్రాయిప్రాంతంలోని పురాతనమైన బావిలో చెత్తతో నిండిపోయి, దుర్వాసన వస్తుందని, ప్రహరీ నిర్మించి, క్లీనింగ్ చేపట్టాలని కోరారు. బొడుప్పల్ నుంచి వచ్చే సీవరేజీ పైపులైన్ చిలుకానగర్ పోచమ్మ ఆలయ ప్రాంతంలో పొంగిపొర్లుతుందని, పెద్ద పైపులైన్ వేసి, కావేరినగర్ వరకు కొనసాగించాలన్నారు. చిలుకానగర్ హిందూ శ్మశానవాటిక ప్రాంతంలోని మైదానంలో చెత్త వేయకుండాచూడాలని, శుభ్రపరచాలని కోరారు. ఆదర్శనగర్‌లోని హిందూ శ్మశానవాటిక పనుల కోసం టెండర్ పూర్తిచేశారని, వెంటనే పనులు ప్రారంభించాలని తెలిపారు. సాధ్యమైనంత త్వరలోనే పనులు చేపట్టేవిధంగా చూస్తామని జోనల్ కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, నేతలు కొండల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొకొండ జగన్, పోటో బాలు, శ్యామ్ పాల్గొన్నారు.

పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచన

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 9: ప్రభుత్వ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వివిధ అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. వనమహోత్సవం, మహిళాశక్తి క్యాంటిన్, ప్రజాపాలన సేవా కేంద్రాలు, అమ్మఆదర్శ పాఠశాల, వ్యవసాయం, ఉద్యోగుల బదిలీలు తదితర అంశాలపై సమీక్షించారు. ఆయా అంశాల అమలులో జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ విజేందర్ రెడ్డి, డీఆర్వో హరిప్రియ, డీఆర్‌డీఏ సాంబశివరావు, డీపీవో వెంకయ్య, డీఎంహెచ్‌వో రఘునాథ స్వామి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

మల్కాజిగిరి, జూలై 9: అభివృద్ధిపనులకు నిధులు కేటాయించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అప్రూవ్ చౌహాన్‌కు అభివృద్ధిపనులకు నిధులు కేటాయించాలని కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్, పార్కుల సుందరీకరణ పనులు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. చెరువుల్లో గుర్రపు డెక్కను తొలగించాలని ఆయన కోరారు.

ఇందిరా భవన్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలి

నేరేడ్‌మెట్/మల్కాజిగిరి, జూలై 9: ఇందిరా భవన్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఏర్పాటు కోసం గదులను కేటాయించాలని బీఆర్ఎస్ పార్టీ సర్కిల్ ఉపాధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి చౌరస్తాలోని ఇందిరా భవన్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కోసం రూంలు కేటాయించాలని డిప్యూటీ కమిషనర్ రాజకు బీఆర్ఎస్ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మల్కాజిగిరి చౌరస్తాలోని ఇందిరా భవన్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోసం మొదటి అంతస్తులో గదులను కేటాయించారని అన్నారు. ప్రస్తుతం ఎన్నికైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం కోసం ఇందిరా భవన్‌లో గదులను కేటాయించాలని అన్నారు. ఈ కార